# ICAI Announces Major Changes in CA Examination System: Final Exam to Be Held Thrice a Year

DECCAN FREEDOM NEWS
New Delhi



In a significant move to align with global best practices and offer students greater opportunities, the Institute of Chartered Accountants of India (ICAI) has announced that the CA Final exam will now be conducted three times a year instead of twice. This historic decision was taken by the 26th Council of ICAI and marks a crucial step in providing aspirants with more flexibility in their exam schedules.

Previously, ICAI had introduced a similar reform for the CA Intermediate and Foundation exams, allowing them to be held three times a year. Now, with this latest change, all three levels of the Chartered Accountancy course—Foundation, Intermediate, and Final—will follow the same pattern, with exams scheduled in January, May, and September every year.

In addition to the CA exams, ICAI has also revamped the examination schedule for the Post Qualification Course in Information Systems Audit. Earlier conducted twice a year in June and December, the Assessment Test for this course will now be held in February, June, and October, making it more accessible to ICAI members. ICAI President CA Charanjot Singh Nanda emphasized the importance of these changes, stating that they would significantly benefit both students and professionals. He described the decision as a milestone that enhances opportunities for aspiring Chartered Accountants, ensuring they have better chances to clear their exams and progress in their careers. He reaffirmed ICAI's commitment to working tirelessly for the growth and success of its members and students. With this transformation, ICAI aims to create a more adaptable and student-friendly examination system that meets the evolving demands of the profession, ultimately strengthening the future of Chartered Accountancy in India.

# ఐసీఏఐ నిర్ణయంతో మరిన్ని అవకాశాలు

**పట్నంబజారు, న్యూస్‌టుడే:** సీఏ ఫైనల్ పరీక్షను సంవత్సరానికి మూడుసార్లు నిర్వహించాలని ఐసీఏఐ నిర్ణయం తీసుకోవటం చరిత్రాత్మక నిర్ణయమని ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా గుంటూరు బ్రాంచి అధ్యక్షుడు సీఏ చింతా రఘునందన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విధానం వల్ల విద్యార్థులు పరీక్షల్లో కూర్చునేందుకు మరిన్ని అవకాశాలు లభించడంతోపాటు, వారికి గణనీయమైన ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ పరీక్షలు జనవరి, మే, సెప్టెంబరు నెలల్లో జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

సాక్షి

# సీఏ పరీక్ష విధానంలో మార్పులు

- ఇకపై ఏడాదికి మూడుసార్లు సీఏ ఫైనల్ పరీక్షలు
- ఐసీఏఐ 26వ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయం

**గుంటూరు ఎడ్యుకేషన్:** సీఏ పరీక్షల విధానంలో మార్పులు తీసుకువస్తూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) కేంద్ర పాలకమండలి నిర్ణయాలు వెలువరించినట్లు ఐసీఏఐ గుంటూరు శాఖ చైర్మన్ చింతా వీఎన్ఎస్ రఘునందన్, కార్యదర్శి వనిమిరెడ్డి వెంకట నరేష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కోల్‌కత్తాలోని ఐసీఏఐ కేంద్ర కార్యాలయంలో జరిగిన 26వ కౌన్సిల్ సమావేశంలో ఐసీఏఐ అధ్యక్షుడు చరణ్ జోత్ సింగ్ నందాతో కూడిన పాలకమండలి నూతన మార్పులను ప్రకటించినట్లు వివరించారు. సీఏ ఫైనల్ పరీక్షలకు ఏడాదిలో మూడుసార్లు రాసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. తద్వారా ఎక్కువ సంఖ్యలో విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రపంచంలోని ఉత్తమ పద్ధతులకు అనుగుణంగా విద్యార్థులకు గొప్ప అవకాశాలను అందించేందుకు చారిత్రక నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. తాజా నిర్ణయంతో సీఏ ఫైనల్, ఇంటర్, ఫౌండేషన్ పరీక్షలు జనవరి, మే, సెప్టెంబర్ నెలల్లో జరుగుతాయని తెలిపారు. సీఏ కోర్సులకు అదనంగా పోస్ట్ క్వాలిఫికేషన్ కోర్సు ఇన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్ సైతం ప్రతి యేటా ఫిబ్రవరి, జూన్, అక్టోబర్‌లో నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులతో సీఏలకు గణనీయమైన ప్రయోజనాలు చేకూర్చడంతో పాటు భవిష్యత్ చార్టర్డ్ అకౌంటెంట్లకు సరైన మార్గ నిర్దేశనం చేయడంలో దోహదపడుతుందని అన్నారు. ఐసీఏఐ సంస్థ సీఏ విద్యార్థులు, సీఏలు, సభ్యుల కోసం వారంలో 24 గంటల పాటు నిరంతరం పని చేస్తోందని తెలిపారు.